## ఆత్మహత్యకు పాల్పడిన అశ్వరావుపేట ఎస్సై

ప్రజా గొంతుక జులై 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండల ఎస్సై శ్రీరాములు.శ్రీను (34) పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు ఆదివారం రాత్రి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ సమీపాన పురుగులు మందు తాగి ఎస్సై స్వయంగా 108కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. దీంతో డిఎస్పి తిరుపతిరావు,మహబూబాబాద్ రూరల్,గూడూరు సిఐలు సర్వయ్య,బాబురావులు ఆయనను వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తరలించడం జరిగింది.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేటకు చెందిన శ్రీరాముల శ్రీను.అశ్వరావుపేటలో ఐదు నెలలగా ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు.ఆదివారం ఉదయం స్టేషన్ నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టగా విషయం వెలుగులోకి రావడం జరిగింది.ప్రస్తుతం ఎస్సై శ్రీరాముల శ్రీను ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

## వైద్యులారా వందనం- తీర్చుకోలేం మీ రుణం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యారోగ్య శాఖ సిబ్బంది, మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు కి ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది..ఈ కార్యక్రమంలో ఎహె ఇ ఓ శరత్ బాబు, హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ రావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కిరణ్, స్టాఫ్ నర్స్ రజిని, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ పుతిలి బాయ్ మహిళా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డైరీ ఫారం ప్రొడక్ట్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూలై 01



పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహంకాళి ఆలయం పక్కన ఎంజీ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఫార్మర్స్ డైరీ ప్రొడక్ట్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని షాపును ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.రానున్న బోనాల ఉత్సవాల సందర్భంగా ఈరోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బండ్లగూడలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేయాలని జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులను కార్పొరేటర్ ఆదేశించడం జరిగింది.బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి లైటింగ్ మరియు సౌండ్ సిస్టం తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, బండ్లగూడ కాలనీవాసులు పాల్గొన్నారు

## పీవీ నరసింహారావు స్మారక పురస్కారాన్ని అందుకున్న...




గవర్నర్ అవార్డు గ్రహీత కవి రవీంద్రాచారి

ప్రజా గొంతుక ఓదెల :

తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజకుమార్ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు కర్ణాటక ఒరిస్సా మహారాష్ట్ర ఆరు రాష్ట్రాల వారికి వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి మాజీ ప్రధాని భారత రత్న పీవీ నర్సింహారావు జయంతి ఉత్సవాలు 2024 సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లో ఆదివారం నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిలు గా విశ్వకళా విరాట్ బ్రహ్మ డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్యులుప్రముఖ సినీ హాస్య నటుడు ఆర్ఎస్ నంద జాతీయ చైర్మన్ పోలోజు రాజకుమార్ చేతుల మీదుగా పీవీ నరసింహారావు స్మారక పురస్కారం అందుకున్న పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు బ్రాహ్మండ్లపల్లి రవీంద్రాచారి అనంతరం హాస్య కిరీటి ఆర్ఎస్ నంద మాట్లాడుతూ,, ప్రతి మనిషికి సంపద ఎంత ఉన్న అధికారం ఎంత ఉన్నా బోగ భాగ్యాలు ఎన్ని ఉన్నా సంపదలో పడి ఆరోగ్యానికి దూరం అవుతున్నారు. కోట్ల కున్నోడైన కూటికి లేనోడైన నవ్వకు దూరం కాకండి ప్రతిరోజు 10 నిమిషాలు నవ్వితే ప్రతి మనిషి ఉత్సాహంగా ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు కవులు కవయిత్రులు. కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పై దాడులను అరికట్టాలని విజ్ఞప్తి



ప్రజా గొంతుక హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఎఐఎవైయస్) అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను బషీర్బాగ్ లో ఉన్న రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణా రాష్ట్రం లో ఇటీవల దళితులు గిరిజనులు ఆదివాసుల మీద దాడుల గురించి చైర్మన్ తో చర్చించారు. వారం రోజుల క్రితం నాగర్కర్నూల్ లో చెంచు మహిళా మీద దాడి, రంగారెడ్డి జిల్లా షాబాద్ లో దళిత బాలుడి మీద దాడి పై వారితో మాట్లాడారు. రోజు రోజుకు దళిత, గిరిజన మహిళల పైన దాడులు, అత్యాచారాలు, హత్యాలు, పెరిగిపోతున్నాయి అని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రపంచ దేశాలన్నీ టెక్నాలజీతో ముందుకు వెళుతుంటే ఇక్కడ మాత్రం అణగారిన వర్గాలకు చెందిన వారిపై దాడులు చేయడం శోచనీయం అని భవిష్యత్తులో మరల ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం తరపున విజ్ఞప్తి చేసారు. అనంతరం మాట్లాడుతూ త్వరలోనే దోషులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మణ్,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి సదామహేష్, యస్.వినయ్ కుమార్, దినేష్ కుమార్ , సప్పిడి భాస్కర్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాధారం కంకర క్రషర్స్ మరియు క్వారీల సమస్య నుండి మాదారం గ్రామాన్ని కాపాడాలి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 01





నేడు మాదారం గ్రామపంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం గ్రామ పరిధిలోని కంకర క్వారీలు మరియు క్రషర్లు నిలుపుదల కోసం. గ్రామంలో ఇప్పటికే ఉన్న క్వారీలు మరియు క్రషర్ల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు నూతనంగా టెండర్లు వేయడానికి ముందుకు రావడం సిగ్గుచేటు ఎందుకంటే ఉన్న కంకర క్రషర్స్ మరియు క్వారీల వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయంపై గ్రామస్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన తూతూ మంత్రంగా విచారణ చేపడుతున్నారు కానీ గ్రామ ప్రజలకు న్యాయం చేయడం లేదు. ప్రస్తుతం మరియు నూతన క్రషర్లను మరియు క్వారీలనునిలిపివేయాలని గ్రామస్తులమందరం కలిసి రేపు ఉదయం మండల మరియు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని గ్రామసభలో నిర్ణయించడం జరిగింది.అధికారులు మరియు ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయంపై చర్యలు తీసుకొని మా గ్రామ ప్రజలను కాపాడండి మధారం గ్రామ ప్రజలు

## మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ పోవాలి సమ

## సమాజం స్థాపించాలి సిపియం

ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//



తరతరాలుగా సమాజంలో అసమానతలు సృష్టిస్తూ మనిషిని మనిషే దోపిడి చేసే వ్యవస్థ పోవాలి సమ సమాజ స్థాపన జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ నియోజక వర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నల్లగొండ ఎఫ్ సి ఐ ఫంక్షన్ హాల్ లో జరిగినవి.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నేటికీ కూడు, గూడు, నీడ,లేని ప్రజలు ఉన్నారని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి భూమిలో వాటా పనికి తగ్గ వేతనంకై పోరాడుతామని తెలిపారు. నేడు కేంద్రంలోని బిజెపి పాలకులు దోపిడీదారులకు పెట్టుబడిదారులకు ఈ దేశ సంపదను కారుచౌకగా కట్టబెట్టి మానవ శ్రమను దోపిడీ చేయుటకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. కులం పేరా మతం పేరా మనుషుల మధ్య చీలికలు సృష్టిస్తూ యదేచ్ఛగా తమ స్వార్ధ రాజకీయాలు నడుపుతుందని విమర్శించారు.ప్రజలు చైతన్యవంతమై పోరాడి ఈ విధానాలను మార్చాల్సిన అవసరం ఉందని ఏకైక మార్గం మార్క్సిస్ట్ సిద్ధాంతమే పరిష్కార మార్గమని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం వ్యవసాయ కార్మికులకు సరియగు వేతనాలు అందించాలని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఉదయం పూట రాజకీయ శిక్షణ మిరియం వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర బోధించారు. మధ్యాహ్నం సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య గారు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం బోధించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం,పాలడుగు ప్రభావతి ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్య నన్నూరి వెంకట రమణారెడ్డి,తుమ్మల పద్మ, కొండ అనురాధ, మండల కార్యదర్శి మన్నెం బిక్షం,కందుల సైదులు, తదితరులు పాల్గొన్నారుు

## ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా పెన్షన్ల పంపిణీ చేస్తున్నాం - బొరగం శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గం కన్వీనర్





ప్రజా గొంతుక న్యూస్, సిహెచ్ వెంకటరమణ ప్రతినిధి పోలవరం,

పోలవరం మండల కేంద్రంలోని బెస్త వీధి, కమ్మరగూడెం ,కొత్త పట్టిసీమ,గూటాల, కృష్ణారావుపేట, గ్రామాలలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు గారు పాల్గొని లబ్ది దారులకు పెన్షన్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బొరగం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు పంపిణీ చేయటం ఒక చరిత్ర అని వృద్దులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు 07 వేల రూపాయలు, దివ్యాంగులకు 06 వేల రూపాయలు అందించటం జరిగిందని, ఎన్నికల్లో కూటమి తరుపున ఇచ్చిన హామీలను అన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని అన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదు సంవత్సరాలు సమయం తీసుకుంటే చంద్రబాబు గారు ఒకే ఒక్క సంతకంతో ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని ప్రజలకు సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ,కుంచె. దొరబాబు, ఆకుల రాజా, మంగిన వెంకటరత్నం,నల్ల. రాంబాబు, జాలేపల్లి. నరసింహారావు, రెల్లి. కొండబాబు, కొత్తపల్లి. సత్యనారాయణ, యడ్ల. వినోద్ కొనతాల. ప్రసాద్,పోతుల.శ్రీను,చిన్ని, తాడేపల్లి మనోజ్ ,పిల్లి నాగరాజు , తదితరులు పాల్గొన్నారు





## జిల్లా గణాంకదర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించిన...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి :



జిల్లా గణాంకదర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022-23) పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి సోమవారం ఆవిష్కరించారు.ప్రొఫెసర్ పి.సి. మహలనోబీస్ జయంతి జూన్ 29న సందర్భంగా సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గురించి యువతలో అవగాహన కల్పించడానికి జాతీయ గణాంకాల దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయపడతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవాన్ని 2007 సంవత్సరము నుండి జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా జిల్లా గణాంకదర్శిని పుస్తకం ఆవిష్కరించా మని అన్నారు.సమాజంలో మ్యాక్రో %ు% మైక్రో స్థాయిలో సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు గణాంకాలు కనీస అవసరం అవుతాయని, గణాంకాలను వినియోగించే మనం వివిధ పాలసీలను రూపొందించడం జరుగు తుందని అన్నారు. గణాంకదర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకానమీ, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు.పెద్దపల్లి గణాంక దర్శిని పుస్తకం సాధారణ ప్రజలు, ప్లానర్స్, పరిపాలన, రీసెర్చ్ స్కాలర్లకు వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలు రూపకల్పన చేయుటకు ఉపయోగపడుతుందని, దీన్ని రూపొందించేందుకు సహకరించిన జిల్లా అధికారులకు, రూపొందించిన ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ కి, వారి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అనంతరం ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో సి.పి.ఓ. కార్యాలయంలో పిసి మహలనోబీస్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, జిల్లా అధికారులు, ఉపగణాంక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో

## పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//మిర్యాలగూడ//

నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ శ్రీమన్నారాయణ పంక్షన్ హాల్ నంది పహాడ్ ఎక్స్ రోడ్ నందుమాడ్గుల పల్లి మండలం,చేరుపల్లి గ్రామ వాస్తవ్యులుజి.కరుణాకర్ రెడ్డి కుమార్తె లాస్య,నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటుయడవల్లి శ్రీనివాస్ రెడ్డి(రాంబో శ్రీను),జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మద్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆర్టీసీ కార్మికులకు హైయర్ పెన్షన్ చెల్లించాలి సీఐటీయూ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

ఆర్టీసీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ,ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నల్లగొండ టీజిఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను నల్లగొండ డిపో ముందు ఆవిష్కరించి కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేసి పెన్షన్ కుదించే చర్యలు విడనాడాలని అన్నారు. 2014 లో హయ్యర్ పెన్షన్ రిజెక్ట్ చేయబడ్డ 7373 మందికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్ నోటీస్ లెక్కల షీటును కార్మికులకు ఇవ్వాలని ఆ నోటీసుతోపాటు చట్ట ప్రకారం పెన్షన్ ఎంత వస్తుందో తెలియజేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు వెలవరించి నేటికీ 20 నెలలు గడిచిందని తీర్పు అమలు చేయడంలో ఈపీఎఫ్ ఆర్పిఎఫ్ లు అనేక సమస్యలు సృష్టిస్తున్నారని అన్నారు.డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత మూడు నెలల గడువు లోపల చెల్లించవచ్చని సర్క్యులర్ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం 60 నుండి 70 రోజుల సమయం మాత్రమే ఇవ్వడం వల్ల కార్మికులు డబ్బులు చెల్లించే అవకాశం కోల్పోతున్నారు. డిమాండ్ నోటీసులు ఏ లెక్కల ఆధారంగా లెక్కించారో ఆ లెక్కలు కార్మికులకి ఇవ్వడం లేదు తమకు వచ్చిన డిమాండ్ నోటీసులో డబ్బులు చెల్లిస్తే తనకు పెన్షన్ ఎంత వస్తుందో తెలియడం లేదు కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషన్ దృష్టికి సిఐటియు తీసుకువెళ్లిందని గుర్తు చేశారు.తక్షణమే ఆర్టీసీ కార్మికుల పెన్షన్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఉపాధ్యక్షులు ఆర్ శ్యామ్ సుందర్, లింగయ్య,రాములు, శంకర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## అమ్మ చూపు సజీవం..





నేత్రదానంతో ఇద్దరికి చూపు
అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
నేత్రాలను సేకరించిన ఎల్ వి పి టెక్నీషియన్ లక్ష్మణ్-

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఆ అమ్మ మృతి చెందినప్పటికీ, ఆమె చూపు మాత్రం సుజీవంగానే ఉంది. నేత్రదానంతో ఇద్దరు అంధులకు కుటుంబ సభ్యులు చూపును ప్రసాదించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం,మోత్కులగూడెం గ్రామ నివాసి అయిన ముక్కా స్వరూప గారు హార్ట్ ఎటాక్ తో తెల్లవారుజామున మరణించడం జరిగింది.వారి సమీప బంధువైన వెంకన్న ,సదాశయ ఫౌండేషన్ సభ్యుడు నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్ వి పి టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త ముక్కా కృష్ణమూర్తి, కుమారుడు కోడలు శ్రవణ్ కుమార్, శిరీష లకు, కూతుర్లు అల్లుండ్లు శైలజ,రాజు..సరిత , వివేక్ లకు , అవగాహన కల్పించిన డీలర్ వెంకన్నకు..

సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## జనరల్ సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేయాలి

సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వినతి
భువనగిరి జూలై 1 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం.ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రానికి బాలుల జనరల్ సంక్షేమ వసతి హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు గతంలో వలిగొండ మండల కేంద్రంలో ఎస్సీ,బీసీ హాస్టల్ 10వ తరగతి వరకు ఉన్న ప్రస్తుత ఎత్తివేయడం జరిగింది. మండల కేంద్రానికి పాఠశాల దశ నుండి ఇంటర్మీడియట్ వరకు చాలామంది విద్యార్థులు వస్తా ఉన్నారు. విద్యార్థులు ఉండడానికి హాస్టల్లో లేక కిరాయి ఇండ్లలో ఉండే చదువుల రిత్యా చదువుకోవడం జరుగుతా ఉందన్నారు ప్రభుత్వం వెంటనే వలిగొండ మండల కేంద్రం కి జనరల్ సంక్షేమ హాస్టల్లో మంజూరు చేసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ మండల సహాయ కార్యదర్శి వేములకొండ వంశీ,కట్ట వినయ్ పబ్బు ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ధరణి భూ సమస్యలకు సంబంధించి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరిస్తూ సదరు దరఖాస్తు ప్రస్తుత స్థితిగతులను ఆన్ లైన్ లో పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.పెద్దపల్లి మండలం చందపల్లి గ్రామానికి చెందిన రంగు సతీష్ కుమార్ తమ వ్యవసాయ భూమికి ఎస్సారెస్పీ డి83 కెనాల్ ద్వారా పిడుగు బండల దగ్గర వచ్చే చిన్న నీటి కాలువను పూడ్చి వేసారని, దీని వల్ల తన పొలంతో పాటు మరో 5 నుంచి 10 ఎకరాల భూమికి సాగునీరు అందడం లేదని,ఈ కాలువను మళ్ళీ తీయించి తమ పొలాలకు నీళ్లు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు.మంథని మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన ఎండి రియాజ్ అక్కెపల్లి ఆర్జి 3 భూ సేకరణ క్రింద గ్రామ శివారులోని 564 ప్రాజెక్ట్ నెంబర్ కు తనకు మొదటి పేమెంట్ వచ్చిందని గెజిట్ ఆర్ అండ్ ఆర్ లో పేరు తప్పుగా నమోదు అయిందని దానికి సరిచేసి రెండో పేమెంట్ వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన హనుమల కమలమ్మ తన భర్త మధునయ్య మరణించారని, తన భర్తకు అప్పన్నపేట గ్రామంలోని సర్వే నెంబర్ 705 లో 14 గుంటల భూమి ఉన్నదని,తన ఇద్దరు కుమారులు 14 గుంటల భూమికి పట్టా చేసుకున్నారని, అప్పటినుండి నాకు తిండి, నివాసం కల్పించడం లేదని, తన భర్త యొక్క భూమిని తన పేరుపై మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన సుద్దాల సతీష్ గౌడ్ సబ్బితం గ్రామ పంచాయతీకి చెందిన పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తున్న నేపథ్యంలో అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,వివిధ శాఖల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షున్ని సన్మానించిన సజ్జద్...!



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సజ్జద్ జమ్మికుంట ఇటీవల నూతనంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ సజ్జద్ ను నియమించినందుకు గాను సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిస్వార్థంగా పార్టీ కోసం గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు యువజన కాంగ్రెస్ బాధ్యతలు అప్పజెప్పినందుకు కాను ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తన వెంట తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకుయూనిఫామ్స్ స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన రవీందర్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 01



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హెట్రో యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులకు బ్యాక్స్ మరియు యూనిఫాస్ లు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ తో కలిసి మెట్రో యాజమాన్య ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మెట్రో యాజమాన్యం పంపిణీ చేస్తున్న స్కూల్ బ్యాగ్స్ యూనిఫాస్ అందించడం అభినందనీయమని అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సదుపాయాలు ఉన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని కోరుకున్నారు అలాగే జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ గారూ ఎంపీపీ సహకారంతో న్యూ ల్యాండ్ యాజమాన్య సంస్థ ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ స్క్రీన్ అడిగిన వెంటనే యాజమాన్యం పంపించినందుకు జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ న్యూ ల్యాండ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ మెట్రో యాజమాన్య ప్రతినిధులు భాస్కర్ ప్రధానోపాధ్యాయులు మృదుల. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్. కాంగ్రెస్ పార్టీ మండల సెక్రెటరీ పల్నాటి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవల్లి ప్రవీణ్ తొరి వినోద్ విష్ణుమూర్తి మ్యదారి ప్రవీణ్ ఎస్ఎంసి మాజీ చైర్మన్ భాస్కర్ నాయకులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి :సీఐటీయూ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ద్వారా నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుసోమవారం కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో కార్మికులకు గుర్తింపు కార్డులు తీసుకునేటప్పుడు వివిధ సంక్షేమ పథకాలకు అప్లై చేసుకునేటప్పుడు సర్వర్ నెట్టు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో కార్మికుడి కార్డు విషయం ఏ స్టేజిలో ఉందో తెలుసుకోవడానికి ఒక యాప్ ఉండేదని ఈ మధ్యకాలంలో యాప్ పని చేయడం లేదని దాని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంలో కార్డుదారులు ఒకరు మాత్రమే మీ సేవలో తంబు వేసే పద్ధతి ఉండేదని ఇప్పుడు లబ్ధిదారులతోపాటు బాలింతరాలు తంబు వేయాలని నిర్ణయించడం వలన మీసేవ దగ్గర చిన్న పిల్లలతో గంటల తరబడి నిలబడవలసి వస్తుందని అన్నారు. మీ సేవలో టెంపరరీ డిజేబుల్ క్లెయిమ్స్ దరఖాస్తు కావడంలేదని అన్నారు. ఆధార్ అప్డేట్ రెన్యువల్ అప్డేట్ ఎల్ఓలకు అనుమతివ్వాలని కోరారు.కార్మిక శాఖలో ఖాళీ పోస్టుల కారణంగా లబ్ధిదారుల దరఖాస్తులు విచారణ, మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య యూనియన్ అధ్యక్షులు సలివొజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభు చారి,ఉపాధ్యక్షులు ఎండి శంషుద్దీన్, కావునపల్లి సురేష్,మారోజు బ్రహ్మాచారి,గడగోజు వెంకటాచారి ,మోపురి వెంకటాచారి,పోలోజు వెంకటాచారి, సత్యనారాయణ చారి, మహేష్ చారి, తదితరులు పాల్గొన్నారు

## సివిల్స్ లాంగ్ టర్మ్ శిక్షణకు దరఖాస్తులు సమర్పించాలి...

బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి :

సివిల్స్ సర్వీసెస్ లాంగ్ టర్మ్-2025 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్)పరీక్షా కొరకు ఉచిత శిక్షణకు జూలై 3 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీ పాసైన బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం జులై 3 లోపు వెబ్ సైట్ %షష్.స్త్రవఎిర్బఎఎఇఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కోచింగ్ తరగతులు 2024 జూలై 18 నుండి 2025 ఏప్రిల్ 18 వరకు కొనసాగుతాయని, మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా,అందులో 100 మందికి గాను జులై 7న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని, మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యూపిఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడతారని, వారు సంబంధిత పత్రాలతో జూలై 3 లోగా టి.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్,హైదరాబాద్ 500059 నందు దరఖాస్తును సమర్పించాలని సూచించారు.ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ భోజన,రవాణా ప్రయోజనం కోసం నెలకు ఐదు వేలు,బుక్ ఫండ్ నిమిత్తం ఐదు వేల రూపాయలను ఒక్కసారి ఇవ్వబడతాయని,గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు.ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉంటుందని,అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని,ఇతర వివరాల కొరకు 0878-2268686 టెలీ ఫోన్ నెంబర్ కు కార్యాలయ వేళల్లో ఫోన్ చేయాలని రంగారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

## వావిలాల గ్రామ హై స్కూల్ పూర్వ విద్యార్థుల 95 96 10వ తరగతి సమ్మేళన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి టీచర్స్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 01

వావిలాల గ్రామ హై స్కూల్ పూర్వ విద్యార్థుల 95 96 10వ తరగతి సమ్మేళన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి హెడ్ మాస్టర్ రామచంద్ర సార్ కుటుంబ సభ్యులకు,హిందీ టీచర్ సురేష్ సార్ కుటుంబసభ్యులకు,మీనా టీచర్ శ్రీనివాస్ సార్ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనం తెలియజేస్తూ, పూర్వ విద్యార్థినీయుడు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత మన ఉపాధ్యాయులతో కలిసి ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం నాతోటి విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరునా నా హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తూ ఇకపై మన కుటుంబ సభ్యుల ఇండ్లలో ఎలాంటి శుభకార్యాలైన ప్రతి శుభకార్యాలకి కుటుంబ సమేతంగా పాల్గొంటూ ప్రతి నెలకు 500 రూపాయల చొప్పున జమ చేసి మన విద్యార్థులశుభకార్యాలకు కావచ్చు ఏ విషయానికైనా సరే ఒక గిఫ్ట్ రూపంగా ఆ కుటుంబానికి అందజేద్దామని తీర్మానం చేయడం జరిగింది,ఇలాంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ఎన్నో జరుపుకుంటూ మన పిల్లా పాపలతో నిండు నూరేళ్లు వాయువు ఆరోగ్యంతో చల్లగా ఉండాలని మన తల్లిదండ్రుల ఆశీస్సులు మన ఉపాధ్యాయుల ఆశీస్సులు భగవంతుని కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలియజేయడం జరిగింది,జైహింద్ జై భారత్ జై సరస్వతి మాత జై జై చదువులమ్మ తల్లి

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి. పోలీస్ కమీషనర్. ఎం. శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండము



రామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ శాఖా పరంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి అందరి సమన్వయంతో విధులు నిర్వర్తించి రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిదిలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్-%శ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 18సంవత్సరాల లోపు తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటల్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హొమ్ కు పంపించడం జరుగుతుంది. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపడుతున్నామని సిపి తెలిపారు.

రామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలో ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తూ కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ లకు సమాచారం అందించాలని ఈ ట్రోల్ ఫ్రీ నంబర్స్ 24/7 అందుబాటులో ఉంటాయని తెలిపారు.

1. మంచిర్యాల సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ : 9848815120
2. జైపూర్ సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ : 9441122702
3. బెల్లంపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ : 9490435081
4. పెద్దపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ : 8712656507
5. గోదావరిఖని సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ : 9885508894 లకు ఫోన్ చేసి సమాచారం అందించగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని అన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ





### ఆవిష్కరించిన అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ

ప్రజా గొంతుక న్యూస్/ ఢిల్లీ

డిల్లి లో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ చేతుల మీదుకు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భం గా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో ముదిరాజ్ లు రాజకీయంగా ,ఆర్థికంగా ,సామాజికంగా వెనకబడ్డారు,ముదిరాజ్ సమాజం మీద పార్టీ లు చిన్న చిన్న చూపు చూస్తున్నాయి అని అన్నారు. ముదిరాజ్ ల అభివృద్ధికి ,ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, ముదిరాజ్ సమాజ్ సంఘం నిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,



ప్రజా గొంతుక న్యూస్, సిహెచ్ వెంకటరమణ ప్రతినిధి పోలవరం: పోలవరం మండలంలోని కమ్మరగూడెంలో కూటమి అభ్యర్థుల ఆధ్వర్యంలో సోమవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. పెంచిన పెన్షన్ 4000 తో పాటు మూడు నెలలు 3000 తో కలిపి మొత్తం 7000 రూపాయలు పెన్షన్ అందించడం జరిగింది. పెన్షన్ 7000 రూపాయలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిల్లి నాగరాజు, తాడేపల్లి మనోజ్, సిద్దే కళ్యాణ్, గోళ్ళ ప్రదీప్, పాత గొలుసుల పండు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లపై ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి లో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లపై ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్లపై జర్నలిస్ట్ పోలిశెట్టి సురేష్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు . మంగళవారం నాడు అవుట్ పేషంట్ చిట్టి తీసుకొని రూము నెంబర్ 5 లోకి వెళ్లా ను నా ఆరోగ్యం గురించి నా సమస్యను వినకుండా నన్ను అవమానించి దురుసు గా ప్రవర్తించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు సెక్యూరిటీని పిలిపించి బయటికి పంపడానికి ప్రయత్నించారు . ఈ విషయంపై చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ ప్రిన్సిపల్ హెల్త్ డిపార్ట్ వారికి ఫిర్యాదు చేశాను. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్లపై విచారణ చేసి ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల దగ్గర ఫిర్యాదుల బోర్డు ఏర్పాటు చేయించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అనుసంధానం చేయాలని ఫిర్యాదులోపేర్కొన్నారు .డాక్టర్ల పై విచారణ చేసే బాధ్యత నిజాయితీ అధికారులకు అప్పగించాలని వారానికి ఒకసారి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు

## పదోన్నతి పొందిన పోలీసులు



### జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ గా మరియు కానిస్టేబుల్ గా భాధ్యతలు నిర్వహిస్తూ.... ఎ ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన పరంధాములు, మహేష్, అవులయ్య లను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపీఎస్ అభినందించారు. కొత్తగా పదోన్నతి పొందిన అధికారులు తప్పనిసరిగా కుటుంబ విలువలను కాపాడుకోవాలని, ముఖ్యమైన కేసులను ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ %×ూ%గా స్వీకరించడానికి వారు ఇప్పుడు అర్హత కలిగి ఉన్నారని తెలుసుకోవాలని, దీని కోసం వారు అంకితభావంతో మరియు చిత్తశుద్ధితో పని చేయాలని ఎస్పీ అన్నారు.

## కొండూరు కనకదుర్గ సంఘ బంధం పై వచ్చిన కథనాలు అవాస్తవం



ప్రజా గొంతుక / మర్రిగూడ

మర్రిగూడ : మండలంలోని కొండూరు సంఘ బంధం పై వచ్చిన కథనాలపై విఓఏ కరుణ స్పందించగా 2022-23 సంవత్సరంలో మర్రిగూడ సంఘమిత్ర నుండి సి ఐ ఫ్ అమౌంట్ 150000 రూపాయలు సంఘం బంధానికి వచ్చినవి. ఇట్టి డబ్బులు సంఘ బంధం మీటింగులో వెన్నెల సంఘంలోని గీతకు 1 లక్ష రూ.లు మరియు ధనలక్ష్మి సంఘంలోని అలివేలుకు 50 వేల రూపాయలు సంఘం బంధం మీటింగ్ లో సంఘం సభ్యులు తీర్మానించి ఇవ్వడం జరిగింది. ఇట్టి డబ్బులు ప్రతి నెల వాయిదాల ప్రకారం రుణం చెల్లిస్తున్నారు. అలాగే చిన్న సంఘాలు తీసుకున్న లోనుకు గ్రామ సంఘ బంధానికి 0.3% సేవా రుసుము చెల్లించాలి కావున శ్రీ సాయి సంఘం 10 లక్షల రూపాయలు సీసీఎల్ లోన్ తీసుకోవడం జరిగింది. ఇట్టి లోన్ కు సేవ రుసుము 0.3% లెక్కన 3000 రూపాయలు సంఘ బంధానికి చెల్లించడం జరిగింది. వీళ్లు సంఘ బంధానికి 0.3% కట్టామూ అంటే తిరిగి వాళ్ళ పొదుపు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది అని చెప్పడం జరిగింది.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఐపీఎస్ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్కివచ్చినఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఈరోజు జిల్లాలో ని మొత్తం 12 ఫిర్యాదులు రావడం జరిగినది.

## లేఅవుట్ ప్లాట్ల నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

లేఅవుట్ ప్లాట్లు అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లేఅవుట్ కమిటీ సమావేశం మై కమిటీ ముందుకు వచ్చిన లేఅవుట్లు పై చర్చించారు. లేఅవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్టంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని అందువల్ల కమిటీలో ఉన్న మున్సిపల్ శాఖతో పాటు రోడ్లు. భవనాలు. పంచాయతీ రాజ్. ఇరిగేషన్. టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో ను సైట్ ను పరిశీ నుంచి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందని అన్నారు. అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని రోడ్డు 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంబంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నరు. ఈ కమిటీ ముందుకు నాలుగు రోజులు లేఅవుట్ ల దరఖాస్తులు పరిశీలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశంలో చర్చిస్తున్నట్లు తెలిపారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్. అదనపు రెవిన్యూ కలెక్టర్ ఎం నాగేష్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టర్ సి సి కిరణ్ కుమార్ రెడ్డి. పంచాయతీరాజ్ కార్యనిర్వాహణ ఇంజనీర్ మల్లయ్య. దేష్యా నాయక్. తదితరులు ఉన్నారు....

## అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా,రాస్తారోకో

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అరెస్టుకు నిరసనగా జనగామ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి,రాస్తారోకో తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఉద్యోగ సమస్యలు,ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేయాలని గత 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులు మోతిలాల్ నాయక్ కు సంఘీభావం తెలపడానికి వెళ్లిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిఇస్తున్నామన్నారు..ఇప్పటికైనా పల్లా ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



గోరిగడ్డ తాండ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, చెప్పులు, మ్యాట్లు పంపిణీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంబాలచందర్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామ పరిధిలోని గోరిగడ్డ తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్,బ్యాగులు, చెప్పులు, మ్యాట్లు మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ సహకారంతో వారి చేతులమీదుగా పరిగి లేబర్ ఆఫీస్ కార్యాలయం నుండి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఆశీర్వదించారు.పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్య బోధన నిర్వహించడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అన్నారు.మీ తల్లిదండ్రులు పడిన కష్టాలను గుర్తుచేసుకొని అ బాధలు మీరు పడకుండా క్రమశిక్షణతో మెలగి, పట్టుదలతో అనుకున్న గమ్యాలను సాధించాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ వర్షాకాలంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మురుగునీటి సమస్యలుంటే శాశ్వతంగా పరిష్కరించండి




మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెలగూడ పరిధిలోని ఆర్.సి.ఐ రోడ్డు నందు వెళ్తున్న క్రమంలో సర్వీస్ రోడ్డు నందు పొంగుతున్న డ్రైనేజీ ని చూసి ఆకస్మికంగా ఆగి అందుకు గల కారణాన్ని హుటా హుటిన మీర్ పేట్ కార్పొరేషన్ డి.ఈ.ఈ వెంకన్న కి ఫోన్లో సంప్రదించి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లొల్ల సబితా ఇంద్రరెడ్డి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ రేఖా లక్ష్మణ్ ముదిరాజ్ మరియు మీర్ పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి



## కాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)



అస్సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరంలో ఈరోజు ఉదయం 11:45 నిమిషాలకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫ్లెక్సీ ని దిష్టిబొమ్మగా తయారుచేసి దహనం చేసి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు.డి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదు స్వీకరించిన ఎస్హెచ్ఓ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సయ్యద్ ఆదిల్ అలీ , మునుగుపాటి నవీన్ ,కాట్రగడ్డ వాసుబాబు ,కాడమోని ప్రభాకర్, శ్రీ సుధీర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ల మరమ్మతు పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



సొంత నిధులతో పోలికే పహాడ్ మెయిన్ కెనాల్, బుద్దారం కుడి ఎడమ కెనాల్లలోపూడికతీతచెట్ల తొలగింపుబ్యాంకింగ్ మరమ్మత్తులు రోడ్డు డైవర్షన్ వద్ద పైపు లైన్ల ఏర్పాటు కొనసాగుతుంది
అన్నదాతలశ్రేయస్సేపరమాధిగాపనిచేస్తున్న ఎమ్మెల్యే అన్నదాతల శ్రేయస్సునే పరమాదిగ భావించి పని చేస్తున్నారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వర్షాకాలం సీజన్ను దృష్టిలో ఉంచుకొని పోలికేపహాడ్ మెయిన్ కెనాల్ తోపాటు బుద్దారం కుడి ఎడమ కాలువల్లో భారీ ఎత్తున పేరుకుపోయిన మట్టి, కంప చెట్లను తొలగించి పాడైపోయిన బ్యాంకింగ్ ను బాగు చేయిస్తున్నారు. రోడ్ల డైవర్షన్ వద్ద పైప్ లైన్లను సైతం ఏర్పాటు చేస్తున్నారు ఈ కెనాల్లను బాగు చేయించడంతో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట, వనపర్తి, పెద్దమందడి ఖిల్లా ఘనపురం, మండల పరిధిలోని గ్రామాలకు నిరాటగంగా సాగునీరు అందుతుంది వర్షభావ పరిస్థితులు, గత ప్రభుత్వ ముందు చూపు లేని బాధ్యత రహిత పనుల వలన రిజర్వాయర్లలో నీరు వృధా అవ్వడంతో అన్నదాతల పంటలకు సరిగా నీరు అందక ఇబ్బంది పడ్డారని అలాంటి పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తకుండా ఉండేందుకు ముందుచూపుగా మరమ్మతు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు రైతుల ఇబ్బందుల తెలిసిన వ్యక్తి వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం హర్షించదగ్గ విషయమని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముందుచూపుగా కెనాల్లా మరమ్మత్తులు చేపట్టడం రైతులకు ఉపయోగకరమని ఆనందం వ్యక్తం చేశారు గతంలోనూ కేవలం 40 రోజుల్లో బుద్ధారం కెనాల్ పనులను పూర్తి చేసి కృష్ణ జలాలను అన్నదాతలకు అందించిన ఘనత మన ఎమ్మెల్యే గారిదని వారు గుర్తు చేశారు

## ట్రోలింగ్/కవరేజ్అధైర్య పడొద్దు.... నేనున్నా....సబితా ఇంద్రారెడ్డి



కేసీఆర్ గారి మార్గదర్శనంలో పార్టీ ఉన్నతికి కృషి చేద్దాం.
తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష.
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)

కొంతమంది నాయకులు పార్టీ మారిన అశేష కార్యకర్తల బలం మనకు ఉంది.చేవెళ్ల ఎమ్మెల్యే పార్టీ మారడంతో మా పెద్ద దిక్కు మీరే అంటూ ఆ నియోజకవర్గ పరిధిలోని మొయినబాద్ మండలం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి నినదించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.చేవెళ్ల బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటా... పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా....:బీసబితా ఇంద్రారెడ్డి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగండి.చేవెళ్ల ఎమ్మెల్యే పార్టీ మారడంతో నియోజకవర్గ పరిధిలోని మొయినబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర నేత కొంపల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా వారంతా మాకు పెద్ద దిక్కు సబితమ్మ అంటూ నినదించారు.నియోజకవర్గములో పార్టీ బలంగా ఉందని,గత ఎన్నికల్లో అన్ని శక్తుల పోరాడి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని,నేడు ఎమ్మెల్యే పార్టీ మారటంతో ఇక నుండి మీరే మాకు అండగా ఉండాలని వారు సబితమ్మను కోరారు.ఈ సందర్భంగా సబితమ్మ స్పందిస్తూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా ఉన్న నిజమైన నేతలని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో పార్టీ కోసం గతం కన్నా ఎక్కువగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారుఝ



## వైద్యులు దినోత్సవ సందర్భంగా డాక్టర్ రాంబాబుకి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ని సన్మానించిన నాయకులు మధిర పరిసర ప్రాంతాల్లో మంచి వైద్యునిగా గుర్తింపు పొంది ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయపడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మధిర పరిసర ప్రాంతంలో ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే డాక్టర్ రాంబాబు సేవలను గుర్తించిన నాయకులు ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ టీ జి పి ఏ ఖమ్మం సంయుక్త జిల్లాల అధ్యక్షులు కోటా లోకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలిపాటి బాబురావు గ్రామీణ వైద్యులు మరియు ఏరుపాలెం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల రమేష్ అనూష అక్కులరావు కమలాకర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు గజ్జల నాగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి సబితాఇంద్రరెడ్డిని రానివం



మహేశ్వరం మండల కేంద్రంలో సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మ దహనం
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01(చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్లిఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాబోతున్నారు అని సమాచారం రావడంతో సబితా ఇంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావద్దు అని రానివ్వొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి సబితారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీపీ సునీత అంద్య నాయక్, వత్తుల రఘుపతి, కృష్ణ నాయక్, పాండు నాయక్, కొమురయ్య, ఇంద్రకంటి వెంకటేష్, గధగుటి జంగయ్య, కర్రోల రాములు, భీమనపల్లి విజయ్ సూర్య, అల్లే రాకేష్, ముచ్చంతల శ్రీను, తుమ్మలూర్ శివ,శేఖర్ రెడ్డి లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఎస్ఎస్ఓ అధ్యక్షులు లక్ష్మీ నివాస్
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)



కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిలుగా డిప్యూటీ డిఎంహెచ్ వో శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప వృత్తి ఏదైనా ఉంది అంటే అది డాక్టర్ వృత్తే అని అన్నారు. అందుకే వైద్యులను దేవుళ్ళతో పోలుస్తారని చెప్పారు. చావు బతుకుల్లో ఉన్న వ్యక్తులకు జీవం పోసి ప్రాణాలు కాపాడే వారు వైద్యులని వీరి సేవలను వెలకట్టలేమని పేర్కొన్నారు. కరోనా సమయంలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివని ఎందరో ప్రాణాలకు ఊపిరిపోసి మహనీయులు డాక్టర్లు అని సేవలను కొనియాడారు. అదేవిధంగా వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్లు అందరు దేవుళ్ళతో సమానమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ ల మండల అధ్యక్షులు శ్రీశైలం, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు కర్రే సుదర్శన్, వెంకట్ కృష్ణ జోషి మెడికల్ ఆఫీసర్ ఆసియా బేగం, ఆయుష్ డాక్టర్ మంజుశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికీ పాలాభిషేకం

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులుప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గ పరిధి మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరంలో ఈరోజు కాంగ్రెస్ నాయకులు చేసిన దుశ్చర్యకు నిరసనగా మహేశ్వరం మండల కో ఆప్షన్ సభ్యులు శ్రీ. సయ్యద్ ఆదిల్ అలీ ఆధ్వర్యంలో అదే వేదిక దగ్గర సబితమ్మ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసి,.. మహేశ్వరం గడ్డ సబితమ్మ అడ్డా అంటూ జై సబితమ్మ అనే నినాదాలతో సబితమ్మ పై ఉన్న దుష్టశక్తుల దిష్టి పోయింది అని హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ నాయకులారా ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్ నాయకులు ఉద్దేశించి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మునుగుపాటి నవీన్, సుధీర్ గౌడ్, కాడమోని ప్రభాకర్,స్వర్ణగంటి ఆనందం,కాకి కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు డి. కృష్ణ యాదవ్,మిద్దింటి సురేష్, ఎంఏ.సబీర్ ఉద్యమ నాయకుడు అశోక్,స్వర్ణగంటి సంజీవ,ఆకుల వీరబాబు,అనిల్ గౌడ్, బి. మహేందర్,కటికల మహేందర్,హాజీ బాబా ,డి స్వామి,సలిం ఖాన్,హైమత్,విజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మ దహనం

సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతుందన్న సమాచారం సోషల్ మీడియా రావడంతో సబితా ఇంద్ర రెడ్డి దిష్టిబొమ్మ దహనం ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం కొత్త పెట్ చౌరస్తాలో ఆర్కే పురం, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు బిఆర్ఎస్ పార్టీ భీ ఫామ్ పై గెలిచిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలోకి రాబోతున్నారనే సమాచారం రావడంతో సభితా ఇంద్రా రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీలోకి రావద్దు అని సభితా ఇంద్రా రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తర్వాత 2018 వ సంవత్సరంలో రెండవ సారి జరిగిన శాసన సభ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ప్రధాన ప్రతిపక్ష పాత్రను తెలంగాణ సమాజం కట్టబెట్టింది. అధికార పార్టీ చేసే ఆగడాలను ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ పక్ష నేతగా బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన వర్గాల జనహృదయనేత మల్లు భట్టి విక్రమార్క ని నియమించారు. అది జీర్ణించుకోలేని సభిత ఇంద్రా రెడ్డి గారు ఆనాడు సిఎల్పీ ని టిఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడంలో ప్రముఖమైన పాత్ర పోషించారు, ఒకే దఫా లో 12 మంది శాసనసభ సభ్యులు పార్టీ ఫిరాయించడానికి ముఖ్య కారణమయ్యారు. వారిని కాంగ్రెస్ పార్టీ ఒక మామూలు గృహిణి నుండి అత్యున్నస్థాయికి తీసుకెళ్లింది, రెండు పర్యాయాలుగా మంత్రిని చేసింది. గనుల శాఖ మంత్రిగా, హెూం శాఖ మంత్రిగా అవకాశాన్ని కల్పించారు. అలాగే గనుల శాఖలో అవినీతి అక్రమాలకు పాల్పడిందని కోర్టు కేసులు ఉన్నా కానీ పెద్ద మనసుతో 2018లో మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపించుకున్నారు, కానీ తను కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తల్లి పాలు తాగి తల్లి రొమ్ముపై, ఎదలపై తన్నిపోయిన నీచమైన చరిత్ర తనది. అధికార దాహంతో టిఆర్ఎస్ పార్టీలో చేరి అక్కడ మంత్రి అయ్యి తన అధికార దర్పణంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురిచేసి అడుగడుగునా అణచవేతకు గురిచేసి పోలీస్ స్టేషనులకు, జైలుపాలు చేసిన ఘనమైన చరిత్ర తనకున్నది. కాబట్టి నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని చెప్పి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి నానా రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు, వీరిని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఇలాంటి రాజకీయ వ్యభిచారులను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే ఈరోజు వచ్చిన మళ్లీ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉంటే మళ్ళీ గతంలో చేసినట్లుగానే పునరావితం చేస్తారని అధిష్టానం నాయకులు గుర్తించవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బండి మధు సూధన్ రావ్, చిలుక ఉపేందర్ రెడ్డి, నల్లెంకి ధనరాజ్ గౌడ్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్, తలాటి రమేష్ నేత, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దవూర సైదులు, దుబ్బాక శేఖర్, అక్బర్, గోధా కళ్యాణ్ యాదవ్, నాభీ, పాషా, అల్లావుద్దీన్ పటేల్, ముప్పిడి లింగ స్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, ఎన్ఎస్ యుఐ రంజిత్, మహిళా నాయకురాలు రేణుక, శ్వేత, రాజు నాయక్, రంజిత్, సమ్మద్, కిషోర్ కుమార్, రామా, సంతోషి, సిరిశీ, కనుగుల సత్తి, సంతోష్, శ్రీనాథ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, నరసింహ, యాదయ్య, సాయి కిరణ్, శివ, అరుణ్, శివ ప్రసాద్, గోర్ల మహేష్, విప్లవ్, వసుదేవుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది జాతీయ పురస్కార అవార్డు అందుకున్న సమ్మయ్య

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం శ్రమ నీ ఆయుధం ఐతే విజయం నీ బానిస అవుతుంది అనే స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నల్లగొండ సమ్మయ్య నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చేతుల మీదిగా మహానంది జాతీయ పురస్కార అవార్డు అందుకున్న వన ప్రేమికుడు గుండ్రపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, నల్లగొండ సమ్మయ్య చేస్తున్న సామాజిక సేవను ప్రభుత్వంతో పాటు ప్రజలు కుడా గుర్తించడంతో తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహ్వానం అందడంతో జాతీయ పురస్కార అవార్డు వరించింది నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, చేతుల మీదుగా అవార్డు అందుకున్న వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మానవాళికి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందించే మొక్కల పెంపకం హబిగా పెట్టుకుని గత కొన్ని సంవత్సరాల నుండి వేలాది మొక్కలను నెక్కొండ మండలం తో పాటు చుట్టుపక్కల మండలాలలో కూడా మొక్కలను నాటానని అవి వృక్షాలుగ ఎదిగి అందులో కొన్ని పూల మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయని . మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ అధికారుల చేత ,ప్రజా ప్రతినిధుల చేత మొక్కలు నాటి ప్రశంసలు పొందానని నేటితరం యువకులకు ఆదర్శంగా నిలవడం చాలా సంతోషంగా ఉందని తాను నాటిన మొక్కలను సొంతగా కొనుగోలు చేసి తనకు వచ్చిన దినసరి ఆదాయంలో కొంత మొక్కలకు ఖర్చు చేశానని కొన్ని సందర్భాలల్లో దాతలు కూడా మొక్కలను అందించారని సమాజం నాకు ఏమి ఇచ్చింది అని కాకుండా సమాజానికి నేను ఎంతో కొంత నా వంతు కృషి సామాజిక సేవ చేయాలనే ఆలోచనతో మొక్కలు నాటడం జీవిత లక్ష్యంగా ఎంచుకున్నానని మొక్కలు నాటడమే కాకుండా వాటిని పశువులు తినకుండా ముళ్ళ పొదలు రక్షణ కోసం వేశానని ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పోసి సంరక్షణ చేశానని నేను అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు ఈ సామాజిక సేవలో ముందుకు పోవడానికి ఎమ్మెల్యే మాధవరెడ్డి తోపాటు, రంజిత్ రెడ్డి, తాటిపర్తి నాగేంద్రమ్మ నన్ను యెల్లవేళలా వారి ఆత్మీయ బంధువుగా భావించి అన్ని విధాలుగా నాకు సహాయ సహకారాలు అందించి ప్రోత్సాహించే వారని వారందరి ప్రోత్సహం ఉండడం వల్లనే నాకు ఎన్ని ఒదడుదొడుగులు వచ్చినా వాటిని వెనుకాడకుండా వారు చేయూతనిచ్చార ఈ రోజు వారి ప్రోత్సాహం వల్లనే ఈ అవార్డు సొంతం అయ్యిందని సమ్మయ్య హర్షం వ్యక్తం చేశారు. అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సమ్మయ్య చేస్తున్న ఈ సామాజిక సేవా నేటి తరం యువతకు ఎంతో మార్గదర్శనమని, ప్రతీ యొక్క వ్యక్తి సమ్మయ్యను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని, చెట్లను నాటి ప్రకృతిని సౌదర్యవంతంగా చేయాలనీ, అలాగే సమ్మయ్య సాక్షాత్తు ఆదేవుడు ప్రసాదించిన ప్రకృతి పుత్రుడని అతనికున్న ఓర్పు, సహనం, ఎంతో గొప్పదని సమ్మయ్య ఇంకా వారి జీవితంలో ముందుకు పోయి అతను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, జీవవైవిద్య అవార్డు, జై భీమ్ అంబేద్కర్ పురస్కర అవార్డు, గ్రీనిండియా ఛాలెంజ్ అవార్డు, సోషల్ వర్కర్ దశబ్ది ఉత్సావాల అవార్డుతో పాటు ఇప్పుడు మహానంది జాతీయ పురస్కార అవార్డును కైవసం చేసుకున్నారనీ ఇంకా మరెన్నో అవార్డు లను సొంతం చేసుకోవాలని పెద్ద మొత్తంలో మొక్కలను నాటి గిన్నిస్ బుక్ లో నిలవాలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, చల్లా శ్రీపాల్ రెడ్డి, రావుల మైపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దేప శ్యాంసుందర్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ దండు మల్కాపురం గ్రామ నేతాజీ యువజన సంఘం మాజీ ఉపాధ్యక్షులు గుండ్ల అశోక్ ముదిరాజ్ కుతురి పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొనీ ఆశీర్వదించిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆయనతోపాటు ఆశీర్వదించిన వారిలో సంఘం మాజీ ప్రదాన కార్యదర్శి ఈడ్డుల మస్తాన్ బాబు యాదవ, మాజీ ఉపాధ్యక్షులు రాచర్ల ఈశ్వర్,బుర్ర విజయ్ సంఘ సభ్యులు కోయ్యడ శ్రీదర్ గౌడ్,సిల్వేరు వేంకటేష్,ఈడ్డుల బాబు యాదవ్,గుండ్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

## స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజురీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలనీ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామనరావు కు (శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్) సుప్మా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7 వేల పైచిలుకు కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల కాలేజీ లు నడపడానికి ఇబ్బందికరంగా మారిందని , సకాలంలో స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేస్తే బోధనకు ఇబ్బందులు ఉండవని వారు అన్నారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ శ్రీ వాణి డిగ్రీ కాలేజ్ అధినేత శశాంక్ సాధనా డిగ్రీ కాలేజ్ అధినేత రవీందర్ వాసవి డిగ్రీ కాలేజ్ అధినేత కుమార్ లు ఉన్నారు.

## ఎల్లన్న నగర్ గ్రామంలో పోడు పెట్టాలివ్వాలి



సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

కొణిజర్ల మండలం, ఎల్లన్న నగర్ లో గిరిజన, పేదల పొడుభూములకు పెట్టాలివ్వాలని ఖమ్మంలో కలెక్టర్ కు ప్రతినిధిబృందం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు నునావత్ శ్రీనువాస్ మాట్లాడుతూ 15 నుండి 20సం. లనుండి పొడుచేసుకుని జీవిస్తున్న గిరిజన పేదలకు పొడుభూములకు పట్టాలను గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా స్థానిక మంత్రిగా పని చేసిన వారు పట్టాలను ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిభూములకు పట్టాలు లేకపోవడం వలన బ్యాంక రుణాలు, రైతు బంధు రావడం లేదన్నారు. పేదలకు వ్యవసాయ పరికరాలు, ఉచిత ఎరువులు,పురుగు మందులు,విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పట్టాలు వస్తాయో రావోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్,భూక్యా శ్రీను కీమ్య నునావత్ నీల చీన్య ధరవత్ మత్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత డి శ్రీనివాస్ కు ఘన నివాళులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట : 01/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాంగ్రెసు రాష్ట్ర నాయకుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ కొమురయ్య ఆధ్వర్యంలో శాయంపేట సర్కిల్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ యొక్క ఫ్లెక్సీ కట్టి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేస్తూ మాజీ మంత్రిగా కాంగ్రెస్కు పెద్దదిక్కుగా ఉండేవారని వారు లేని లోటు బాధాకరమని వ్యక్తం చేశారు. డి శ్రీనివాస్ గారి అభిమానులు: మారేపల్లి రాజు ఎస్సీ సెల్ మండల నాయకులు రాజేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రేణిగుంట్ల సదానందం ధైనంపల్లి రాజయ్య రైతు నాయకుడు ప్రపంచ రెడ్డి, దానబోయిన ఐలుమల్లయ్య మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అల్లి శంకర్, బాసాని రాజేష్ సారయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దైనంపల్లి పోశాలు, రామస్వామి చిరంజీవి, ఎండి సాదిక్,ఐఎన్ టియుసి శాయంపేట మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్వల్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



జంతువుల్లో లోపియా వ్యాధిని నివారించడం కొరకై తగిన చర్యలు తీసుకోవాలి డాక్టర్ సునీల్ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట 01/07

హనుమకొండ జిల్లా శాయంపేట పశుసంపదను మెరుగుపరచుకోవాలి మూగజీవులను వ్యాప్తి చెందుతున్న లోపియా అనే వ్యాధిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక వైద్యదికారి డాక్టర్ సునీల్ అన్నారు శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో మూగజీవలకు (జంతువులకు) గాలికుంట,లోపియా అనే వ్యాధిని వ్యాప్తిని అరికట్టడం కొరకై పశువులకు ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు టీకాలు అందించడం జరిగిందని డా.సునీల్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతుఉత్పత్తి సంఘం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ అంతరించిపోతున్న పశుసంపదను కాపాడేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అదేవిధంగా పశుసంపద కనుమరుగైపోయి యంత్రాల వైపు మళ్లిస్తున్న తరుణంలో వ్యవసాయంపై ఆధారపడే అనుబంధ రంగాలకు పనులు లేక ఇబ్బందులకు పడుతున్నారని తెలియజేశారు కావున పశువులకు వచ్చేటువంటి వ్యాధిని గుర్తించి అనుభవ డాక్టర్లచే తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. మానవాళికి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు సూచికల ద్వారా కాని వారు చెప్పేటువంటి వివరణ ద్వారా గాని తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు కానీ మూగజీవులకు వచ్చేటువంటి వ్యాధులను ముందస్తు గ్రహించి వ్యాధి వ్యాప్తి చెందకుండా రైతులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వై ఇన్నారెడ్డి ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ అక్కల రమేశ్, పి యు మేనేజర్ జి. మానస పశుసంవర్ధక వైద్య సిబ్బంది రమేశ్, సారంగం. ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది దొడ్డిపాక రవిచందర్ ,పోతు సునీల్ తారాల తిరుపతి, ఎస్కే గౌస్, బైకని ప్రశాంత్ మరియు వ్యవసాయ బిసిఐ రైతులు, నవయుగ పాలకవర్గ సభ్యులు ఓంటేరు రాజయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా డాక్టర్స్ దినోత్సవ వేడుకలు...



ప్రజా గొంతుక పెద్దపల్లి :

లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో నూతన లయనిస్టిక్ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి లో డాక్టర్స్ డే ని ఘనంగా నిర్వహ%శీ%చనైనది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిఎంఎస్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్ తో పాటు 5 గురు డాక్టర్లని సన్మానించానైనది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్ మాట్లాడుతూ,, ఈ సమాజంలో వైద్యులు కనిపించే దైవాలని తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని అన్నారు. జిల్లాలోని వివిధ హాస్పిటల్స్ లో పని చేస్తున్న ఉత్తమ వైద్యులను గుర్తించి సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా వచ్చిన డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా జిల్లాలోని డాక్టర్స్ సేవలను గుర్తించి సన్మానించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమం లో డిఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్ , డాక్టర్ కృపాదేవి, డాక్టర్ సుధాకర్ రెడ్డి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, లయన్స్ సభ్యులు లయన్ రేకులపల్లి శశంక, లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ డాక్టర్ రోహిత్, లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్ మహేందర్ రెడ్డి, లయన్ ఏ. కుమారస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## గోరు బోలి లంబాడీల భాషను
### ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయభాషగాగుర్తించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

లంబాడిభాషనుఎనిమిదోషెడ్యూల్లోచేర్చిజాతీయభాషగాగుర్తించాలనిసోమవారం ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలోరవీంద్ర భారతిలో తలపెట్టిన గోరు బంజారా జాతీయ సమ్మేళనం ను ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై ఒకటో తేదీ నుండి దేశ వ్యాప్త మహోద్యమానికి బంజారాలను సన్నద్ధం చేయడం కోసం జనగామలో సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ ఏరియాలో రెండో వార్డ్ కౌన్సిలర్ వాంకుడోత్ వనిత అధ్యక్షత వహించగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీర స్వామి నాయక్ జండా ఆవిష్కరణ చేశారు.అనంతరం జనగామ జిల్లా నుండి వివిధ మండలాల నుండి లంబాడి గిరిజన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భారీ ఎత్తున జాతీయ సమ్మేళనం తరలి వెళ్ళారు.భారతదేశంలో 15 రాష్ట్రాలలో 20 కోట్ల మంది బంజారాలు వివిధ పేర్లతో పిలువబడుతూ సంస్కృతి సాంప్రదాయం వేషధారణ భాష ఒకటే కలిగి ఉన్నదని కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం లంబాడి బంజారా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

## పార్టీ మారే ప్రసక్తే లేదు..
### అన్ని అవస్థలే సబితాఇంద్రరెడ్డి



పార్టీ మారేది అవస్థమని తేల్చి చెప్పేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 01 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ మార్పు ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీ మారబోతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తమని తేల్చి చెప్పారు.సామాజిక మద్యమాల్లో దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ట్విట్టర్ వేదికగా తెలిపారు. తప్పుడు ప్రచారం చేయొద్దని ప్రసార మద్యమాలకు విజ్ఞప్తి చేస్తున్న అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో తనకు కేసీఆర్ సముచితమైన స్థానం కల్పించాలని, పార్టీ మారవలసిన అవసరం కానీ ఆలోచన కానీ ఏ మాత్రం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే గౌరవ కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తా అని చెప్పారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం ఆరుగురు ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే తాజాగా చేవెళ్లే కాలే యాదయ్య సైతం కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే సబితా ఇంద్రరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారని మంత్రి పదవితో పాటు కుమారుడు కార్తీక్ రెడ్డికి నామినేటెడ్ పదవులు ఇస్తారని ప్రచారం జరగగా తాజాగా సబితా ఇంద్రారెడ్డి క్లారిటీతో ప్రచారానికి చెక్ పడినట్లు అయింది

## ఘనంగా జాతీయ వైద్య దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థలు నిర్వహించిన అపూర్వ కార్యక్రమంలో 100 మంది విద్యార్థిని విద్యార్థులు మేము సైతం వైద్యులుగా సమాజానికి సేవలు అందిస్తామని, వైద్యుల వేషధారణలో ప్రముఖ నేచురోపతి కే వై రామచంద్ర రావు డాక్టర్ పద్మ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి లాంటి విద్యావేత్తలు పుర ప్రముఖులు తల్లిదండ్రుల ముందు ప్రతిజ్ఞ పూనారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్ర రావు మాట్లాడుతూ



జంతువుల ఆహారం జంతువులు తినాలని,మానవుల ఆహారం మానవులు భుజించాలని, కళేబరాలను భుజించడం మానవ సంస్కృతి కాదని, ప్రకృతి ప్రసాదించిన ఆహారాన్ని ఆస్వాదించాలని కోరారు. డాక్టర్ పద్మాగారు మాట్లాడుతూ మానవ సంబంధాల విలువలను అమ్మానాన్న పిలుపుల మాధుర్యాన్ని, వాటిలోని ప్రేమను వివరిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు సంస్కారా వంతమైన జీవితాన్ని ప్రేమ అనురాగాలతో కూడిన సమాజాన్ని స్థాపించాలని సమాజాన్ని సంస్కరించాలని ఆ దిశగా త్రినిటీ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు బాధ్యత వహించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.గున్న రాజేందర్ రెడ్డి బాలబాలికలను వారి వైద్య వేషధారణను వారువివరించిన వైద్యులతో ప్రత్యేకతను వారు బాగు చేయు జబ్బులను ఆంకాలజీ అంటే క్యాన్సర్ రోగులు వైద్య పఠనం అని, గైనకాలజిస్ట్ అంటే స్త్రీల సమస్యల వైద్య పఠనము అని వివరించడాన్ని ఆనందం కలిగించింది అని అన్నారు.

పాఠశాలప్రధానోపాధ్యాయురాలు%ఙ% డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల గారు వైద్య విధానంలో ఎంబిబిఎస్ యే కాదు(బిఎఎంఎస్) ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి, యోగా లాంటి వైద్య విద్యలు మన జాతీయ విద్యా విధానంలో ఉన్నాయని, ఎంబిబిఎస్ రాలేదని అధైర్య పడక పై విద్యా విధానంలో ఏదో ఒకటి ఎంచుకొని వైద్య పట్టభద్రులు కావాలని ఆకాంక్షిస్తున్నారని అభిలాషిస్తున్నాము.

పురపాలక సంఘం ప్రథమ పౌరుడు అయిన వెన్ రెడ్డి రాజు ఆహ్వానితులను ఉద్దేశించి త్రినిటీ విద్యాసంస్థలు ప్రపంచ విషయాలపై అవగాహన కల్పిస్తూ చౌటుప్పల్ పురపాలక సంఘంలో అతి ఉన్నత విద్యాసంస్థగా ఎదగడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు ,ప్రథమ పౌరుడు వెన్ రెడ్డి రాజు,ముఖ్య వక్త డాక్టర్ కే వై రామచంద్ర రావు ,డాక్టర్ పద్మ,గాంధీ గ్లోబల్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి,కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ,మహిళా మండలి అధ్యక్షురాలు రాధిక కౌన్సిలర్ కాసర్ల మంజుల ప్రధానోపాధ్యాయురాలు మరియు డైరెక్టర్ శ్రీమతి డాక్టర్ ఉజ్జీని మంజుల , ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ ఎస్ పార్టీరాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్. కల్వకుంట్ల రామారావుని మర్యాదపూర్వకంగా కలిసిన.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. కోనేటి నరసింహ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా //



తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. కోనేటి నరసింహ అయిన సందర్భంగా కేటీఆర్ ని హైదరాబాదులో కలవడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి కే టి ఆర్ ,కోనేటి నరసింహనీ.ఘనంగా సన్మానించడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో
### రానున్న రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు...







### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సోమవారం సుల్తానాబాద్ మండల చివరి సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,,తమ పదవీకాలం ముగిసిందని నాయకులు స్తబ్దతలో ఉండవద్దని, ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రతి అధికారితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని త్వరలోనే తీర్చనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సమస్య ఉందని,రెండు రోజుల క్రితం పెద్దపెల్లి నియోజకవర్గం లో సమావేశం నిర్వహించి వాటికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, జెడ్పిటిసి మునుపాల స్వరూపారాణి ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివాహ రిసెప్షన్ వేడుక





ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

మధిర మండలం అంబారుపేట గ్రామ కాపురాస్తులు మొగులూరి రత్న రాజు -స్వరూప రాణి దంపతుల ఏకైక కుమార్తె ప్రియ మాధురి ని ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామ వాస్తవ్యులు మంద వెంకటేశ్వర్లు ( లేటు)- కరుణమ్మ ( లేటు ) దంపతుల కనిష్ఠ కుమారుడు గుర్నాథరావు ( ప్రిన్స్ మనషే )ల వివాహ రిసెప్షన్ వేడుక కొండపల్లి బి కాలనీ ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరువర్గాల పెద్దలు వివిధ క్రైస్తవ సంఘాల దైవజనులు ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్ సి రిపోర్టార్ ఇరుగు పుల్లారావు. బోనకల్ మండల రిపోర్టార్ మంద అశోక్, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల ను సన్మానించిన
## మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రిభువనగిరిజిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా మున్సిపల్ పాలకవర్గంలోని ఉన్నటువంటి డాక్టర్స్ నిమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారికి శాలువ కప్పి సన్మానించారు. దేవుడు తర్వాత అంతటిదైవ సమానులు,మహానుభావులు డాక్టర్స్ అని చైర్మన్ అన్నారు. దేశానికి రారాజు అయిన, ఎంత ధనం సంపాదించిన ఆరోగ్యం విషమించి ప్రాణాపాయ స్థితిలో ఉంటే బ్రతికించాల్సింది డాక్టర్ అప్పుడు వాళ్ళ దగ్గరకి వెళ్లాల్సింది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, ఉబ్బు వెంకటయ్య, డాక్టరు అలివేలు,డాక్టర్ కాటమరాజు, డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ ఉమామహేశ్వరి,%ణతీ% శ్వేత ప్రియాంక, మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

## సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్చుటకు అభ్యంతరాల స్వీకరణ :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 1: రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రతిపాదనల మేరకు, సమ్మక్క- సారలమ్మ ములుగు జిల్లాగా, జిల్లా పేరు మార్చుటకు అభ్యంతరాల స్వీకరణకు నోటీస్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా పేరును సమ్మక్క- సారలమ్మ ములుగు జిల్లాగా మారుస్తూ, పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరిగిందని జిల్లా పేరు మార్చడం పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, బుదవారం గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రామ సభల ద్వారా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన దబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సిబ్బంది దురుసుగా మాట్లాడుతూ నీ సంగతి చూస్తానని బెదిరింపు కాల్స్ చేపిస్తున్న ¯ పై శాఖపరమైన చర్యలు తీసుకోని తగు న్యాయం చేసి రక్షణ కల్పించవలసిందిగా ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన దబ్బటి శేఖర్

# ప్రాజెక్టు రంగుల కల నెరవేరనున్న వేళ



## తాలిపేరు జలాశయంలో మెయింటెనెన్స్ పనులు మొదలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టు రూపురేఖలు మారనున్నాయి. ఈ ప్రాజెక్టు రంగుల కల ఎట్టకేలకు నెరవేరబోతోంది. ప్రాజెక్టుకు రంగులు అద్దె%శీ%దుకు సర్వం సిద్ధమైంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ప్రాజెక్టుకు కొత్త శోభ సంతరించనుంది, ప్రాజెక్టుకు ప్రభుత్వం కోటి 20 లక్షల మేర నిధులను రంగులు వేసేందుకు మంజూరు చేసింది. ఇట్టి రంగుల పనులకు సంబంధించిన టెండర్లు పూర్తి కావడంతో ప్రాజెక్టులో రంగుల పనులు మొదలయ్యాయి. ప్రాజెక్టు,రోడ్డు, బ్రిడ్జితోపాటు హైయెస్ట్ వంతెన,గేట్లు పూర్తిస్థాయిలో రంగులు వేయనున్నారు. ప్రస్తుతం తుప్పు తొలగించే పనులు జరుగుతున్నాయి. ప్రాజెక్టులో 2006 తర్వాత రంగులు వేసింది లేకపోవడంతో ప్రాజెక్టు ఇనుప సామాగ్రి తుప్పు పట్టి శిథిలావస్థకు సామాగ్రి చేరింది. ప్రాజెక్టు తుప్పు పట్టి రంగులు పోయి వెలవెలలాడింది. అధికారుల చొరవతో వారి ప్రతిపాదనలతో ఎట్టకేలకు ప్రభుత్వం రంగులు వేసేందుకు నిధులు మంజూరు చేసింది.

### మెయింటెనెన్స్ పనులు ప్రారంభం..

ప్రాజెక్టులో సీజన్కు ముందు అత్యవసరంగా చేపట్టవలసిన మెయింటెనెన్స్ పనులు ఎట్టాకేలకు ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టుకు చెందిన 25 గేట్ల బేరింగుల పనితీరును సిబ్బంది పరిశీలిస్తున్నారు. కార్డియాన్ కాంపౌండ్ ఇతరత్రా అత్యవసర పనులు ఈ మెయింటెనెన్స్ పనుల్లో చేపట్టనున్నారు గేట్ల వెల్డింగ్ పనులు, విద్యుదీకరణ పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రాజెక్టులో గేట్లను ఎత్తి ఉంచి ప్రతి గేటును సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తూ చిన్నపాటి మరమ్మత్తులను పూర్తిచేసే పనుల్లో నిమగ్నమయ్యారు. జలాశయానికి ఎగువ నుంచి నీరు చేరుకునే లోపలే నిర్వహణ పనులు మొత్తం పూర్తి చేస్తామని డి ఈ తిరుపతి తెలిపారు. ప్రాజెక్టులో మెయిన్టెనెన్స్ పనులతో పాటు రంగుల పనులు మొదలైనట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టులో అన్ని పనులు పూర్తిచేసి సాగునీటి విడుదలకు సర్వం సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. ప్రాజెక్టులో అత్యవసరంగా చేపట్టవలసిన పనులను సైతం పూర్తి చేస్తామన్నారు, కాలువలకు సంబంధించిన పనులు సైతం జరుగుతున్నాయన్నారు.

### సర్వం సిద్ధం చేస్తున్నాం: ప్రాజెక్ట్ డి ఈ తిరుపతి

తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులో ఖరీఫ్ కు ముందు చేపట్టవలసిన పనులు చేసేందుకు సర్వం సిద్ధం చేశాం. ప్రాజెక్టులో మెయింటెనెన్స్ పనులు ను ప్రారంభించాం. త్వరలోనే ఆ పనులను పూర్తి చేస్తాం ఇప్పటికే బేరింగులు కార్డియాన్ కాంపౌండ్ ఇతర మెకానికల్ పనులు మొదలుపెట్టాం. ఖరీఫ్ కు సాగునీటి విడుదలకు సర్వం పనులు పూర్తి చేస్తాం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నాం. ప్రాజెక్టుకు రంగుల పనుల కోసం నిధులు మంజూరయ్యాయి. ఆ పనులు సైతం ప్రారంభమయ్యాయి ఖరీఫ్ లోగా సర్వం సిద్ధం చేస్తాం. వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సమీక్షించి తదనగుణంగా చర్యలు చేపడుతున్నాం.

## సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల

## ఏర్పాటుకు ఆలస్యం అవుతుంది :



## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 1: కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 23.09.2023 తేదీన గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 331/ 2023 ద్వారా జారీ చేసి యున్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయడానికి శాయంపేట మండలం లోని కొన్ని గ్రామాలు అభ్యంతరాలు తెలపడం తో మండల ఏర్పాటు ఆలస్యం అవుతుందని, అదేవిధంగా ములుగు మున్సిపాలిటీ ఏర్పాటు పై, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలను విలీనం చేస్తూ మున్సిపాలిటీ ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఉందని అయన తెలిపారు.ఈ సమస్యల పై ఉన్నత అధికారుల దృష్టికి, స్థానిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ

## కళాశాలలో ఉచిత ఉద్యోగ శిక్షణ




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఉద్యోగ శిక్షణను కళాశాల ప్రిన్సిపాల్ డా. పి ఇందిరాదేవి ప్రారంబించారు.ఈ నెల 1వ తేదీ నుండి 8వ తేది వరకు వారం రోజులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ కొనసాగుతుందని కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ ఎస్ మధు, మ్యాజిక్ బస్ ఆఫీసర్ ఎం శివశంకర్ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలిపారు. వివిధ సంస్థలలో ఉద్యోగాలకు ఈ ఉచిత శిక్షణ ఇచ్చి తదనంతరం ప్లేస్మెంట్స్ %ఉ% జాబ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందనీ నిర్వాహకులు తెలిపారు.

హుజురాబాద్ చుట్టుపక్కల ఏదైనా డిగ్రీ పాస్ అయిన వారు అందరూ కూడా ఈ కోచింగ్ తీసుకోవడానికి అర్హులనీ, అన్ని అర్హతలు ఉన్న అభ్యర్థులందరూ కూడా హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి ఎస్.ఎస్సి, ఇంటర్, డిగ్రీ మెమోలతో పాటు ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బయోడేటా ఫామ్ తీసుకొని వచ్చి ఉచిత శిక్షణలో పాల్గొనాలన్నారు.

పూర్తి వివరాలకు మ్యాజిక్ బస్ ఆఫీసర్ శివ శంకర్,ఫోన్ నెంబరు 7893186719 లో సంప్రదించాలని, ఇలాంటి సువర్ణ అవకాశాన్ని యువత తక్షణమే ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. ఇందిరాదేవి కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సపాల్ పి ఎల్ ఎన్ మూర్తి, కళాశాల ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. పి. దినకర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. జి.శ్రీనివాస్, ఉపన్యాసకులు గొడిశాల పరమేశ్, రాజకుమార్, హరిప్రసాద్, సమ్మయ్య, శ్యామలాదేవి, చారి, స్వప్న, స్వరూప, బోధనేతర సిబ్బంది మరియు శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థలలో బుక్ స్టాల్స్ లో పాఠ్యపుస్తకాలు దందాను అరికట్టాలి

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

– జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి

ప్రజా గొంతుక పెద్దపల్లి :



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ,, గ్రామం పొత్కపల్లి మండలం ఓదెలలోని ఓ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో మరియు బుక్ స్టాల్స్ లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టానుసారంగా లాభార్జన ధ్యేయంగా పెట్టుకుని అక్రమంగా పాఠ్యపుస్తకాలు డ్రెస్సులు, టై, బెల్ట్ సంబంధిత స్టేషనరీ లాంటివి అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ చాలా పెద్ద దందాగా మారుస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ మాధవి కి ఎన్నిసార్లు వినతి పత్రాలతో విన్నవించుకున్నప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు తెలపడం జరిగింది నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని మరియు జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల దందాను అరికట్టాలని వారు ఈ విధంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు గద్దల సిద్ధార్థ, రోషన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి అప్నావో బిమారీ భగావో కరపత్రాల విడుదల

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా సోమవారం రోజున కోరుట్ల మున్సిపల్ ఆఫీసు నందు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో సఫాయి అప్నావో బిమారీ భగావో కరపత్రాల కార్యక్రమంలో భాగంగా ఐ.ఈ.సి మెటీరియల్ మరియు పోస్టర్లను విడుదల చేసారు. ఇది జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని దీనిలో భాగంగా పాఠశాలలు మరియు అంగన్వాడి సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సాధించడమే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యత పై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, జూనియర్ అకౌంటెంట్ శివకుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ గారు,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమలాపూర్ మండలంలో

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

75 మంది లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

కోర్టుకు వెళ్లి మరి హుజరాబాద్ నియోజకవర్గం లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంచనున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ లో కమలాపూర్ మండల వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 75 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరియు పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ నియోజకవర్గం లో పంచకుండా ఆపితే హైకోర్టుకు వెళ్లి మరి హైకోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసి పంచాలని తీర్పు వచ్చింది గతంలో పొన్నం ప్రభాకర్ ఈ కమలాపూర్ మండలానికి సంబంధించిన ఆర్డిఓ మరియు ఎమ్మార్వో తో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తో ఎట్టి పరిస్థితుల్లో చెక్కులు పంచవద్దని ఆర్డర్ వేశారు దీంతో కౌశిక్ రెడ్డి సవాల్ స్వీకరించుకొని హైకోర్టుకు వెళ్లి మరి

చెక్కులు పంచేటట్టు చేసుకున్నాడు దీంతో కౌశిక్ రెడ్డి ఈ విషయంలో విజయం సాధించారు. కమలాపూర్ మండలంలో ప్రతి గ్రామానికి ప్రతి లబ్ధిదారు దగ్గరికి వెళ్లి పంచాల్సి ఉండే కానీ నన్ను వెళ్లకుండా ఎమ్మార్వో ఆఫీస్ ని పంచాలి ఇక్కడే ఆర్డర్ ఉంది కాబట్టి ఇక్కడే పంచాలి ఇక్కడే లబ్ధిదారులకు చెక్కులు అందజేశాను.అంతకుముందు కేసీఆర్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి లక్ష 116 లు ఇస్తుండే ఈ ప్రభుత్వం తులం బంగారం ఇవ్వాల్సింది ఇవ్వట్లేదు ఇంకో 118 చెక్కులకి సంతకం చేశాను ఈ 118 చెక్కులకు తులం బంగారం రావాలని కోరుకుంటున్నా హుజురాబాద్ నియోజకవర్గం లో వీణవంక మండలం ఇల్లంతకుంట మండలం హుజురాబాద్ మండల పట్టణ మరియు జమ్మికుంట మండల పట్టణాల్లో ఇంకా చెక్కులు రెన్యువల్ చేయాలని ఆర్ డి ఓ ని కోరుతున్నాను అని తెలిపారుఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఎక్స్ జెడ్పిటిసి నవీన్,ఇంద్రసేనారెడ్డి, కేడిసిసి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ కమలాపూర్ మండల మాజీ సర్పంచ్, కమలాపూర్ మండలం ఎంపీటీసీలు, కమలాపూర్ మండలం మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిర్మాణరంగా కార్మికుల పెండింగ్ క్లైమ్లను వెంటనే పరిష్కరించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మీనారాయణ

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



నల్లగొండ జిల్లా వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశం బి లక్ష్మయ్య అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నిర్మాణరంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని లేబర్ అధికారులు ప్రదర్శిస్తున్నారని వెంటనే క్లైములు పరిష్కారం చేయకపోతే డీసీఎల్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డులో 3వేల కోట్ల రూపాయలు మూలుగుతున్న కార్మికులకు క్లెయిమ్స్ చెల్లించడంలో లేబర్ అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తూ కార్మికుల చెప్పులు అరిగేలాగా ఆఫీసులో చుట్టూ చెప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఇస్తున్న నష్టపరిహారాలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికుల యాప్ సాఫ్ట్వేర్ అప్డేట్ చేయించి మళ్లీ పనిలోకి తేవాలని కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అనుభవించాలని కోరారు. ప్రభుత్వాలు నిర్మాణరంగా కార్మికుల పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ మండల నాయకులు బి లక్ష్మయ్య, నీలకంఠం రాములు, పిడిగం వెంకటయ్య, పగడాల పెద్దఅంజయ్య, ఊరి పక్క యాదయ్య, పగిళ్ల రాములు, గ్యార నరేష్, సీత, పర్వతాలు, పగడాల అశోక్, లప్పంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ చిత్ర పటానికి ఘన నివాళులు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో మృతిచెందగా కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిఎస్ కు ఘన నివాళులు అర్పించారు డిఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం మచ్చ కవిత ఎంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ మ్యాకల ఎం ఏ నయిం మ్యాకల నర్సయ్య చిటిమెల్లి రంజిత్ గుప్త దండవేని వెంకట్ ఏలేటి మహిపాల్ రెడ్డి శ్రీరాముల అమరేందర్ ఎం డి రిజ్వాన్ నేమూరి భూమయ్య మాజీ కౌన్సిలర్ సోగ్రాభి చింత రూపాలత చింత అశోక్ చిట్యాల లక్ష్మీనారాయణ ఎలిశెట్టి గంగారెడ్డి పసుల కృష్ణప్రసాద్ తెడ్డు విజయ్ ముల్కప్రసాద్ ఎం డి జబ్బార్ ఎం డి యాకుబ్ కట్కమ్ దివాకర్ గ డే ల అశోక్ శ్రీకాంత్ సోహైల్ ఏలాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కూలిపోతున్న బాధితులు చైర్మన్ కు వినతిపత్రం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ గ్రామ కంఠంలో రోడ్డు వెడల్పు విస్తరణలో భాగంగా ఇల్లు కూలిపోతున్న బాధితులుమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గౌరవ చైర్మన్ మాట్లాడుతూ. చౌటుప్పల పట్టణాన్ని అన్ని హంగులతోరాబోయే 50,ఏళ్ల సంవత్సరానికి అనుగుణంగా తీర్చిదిద్దాలె అనే సంకల్పంతో

గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా

రోడ్డు విస్తరణ జరుగుతా ఉన్నది దీనితోపాటు ప్రజలకు నష్టము జరగకుండా

అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతున్నది.

ప్రజలు కూడా దీనికి సహకరించాలి ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దే సంకల్పంతో ఎమ్మెల్యే ఆలోచన విధానంతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా విస్తరించే కార్యక్రమం జరుగుతా ఉంది.

అదేవిధంగా బాధితులందరికి కూడా ఎలాంటి కాకుండా అందరి ఆలోచనలు పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది అని అన్నారు.

# పలువురు వైద్యులను సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ప్రపంచ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని పలువురు వైద్యులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వైద్యులు చేస్తున్న సేవలను కృష్ణారావు కొనియాడారు వీరి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# జమ్మికుంట పి ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం.



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిఎస్ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో ఆబాది జమ్మికుంట రైతు వేదికలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రైతు బంధు రైతు భరోసా ముఖ్య ఉద్దేశం. రైతుల ఆలోచన విధి విధానాల గురించి చర్చించడం, రైతు సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జిల్లా అధికారులు మనోజ్ కుమార్, శ్రీనివాస్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, దయ్యాల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగిన పరిష్కరించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 1:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (29 ), కోర్టు కేసుకు సంబంధించినవి(5), ఉద్యోగాల కొరకు (6) ఇతర శాఖలకు సంబంధించినవి ( 23 ) మొత్తం (63) దరఖాస్తు లను, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని,అర్జిదారులు కార్యాలయాలకు తరుచుగా రాకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని అర్జీలను వెంటనే కలెక్టర్ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి డబ్లూఓ స్వర్ణలత లీనినా, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సి పి ఓ ప్రకాష్, ఇతర జిల్లా అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకిన్ పూర్ ప్యాక్స్ కార్యాలయంలో రైతుబంధు ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణం ఏకిన్ పూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బంధు (భరోసా) పథకంపై రైతుల అభిప్రాయాలు సేకరణ కొరకు, ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రాథమిక సహకార సంఘాల డిసిఓ. ఎం సత్యనారాయణ, హాజరై రైతు భరోసా పథకం ఎంత భూమి ఉన్నవారికి ఇవ్వాలి? ఎకరానికి ఎంతివ్వాలి? అని రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది రైతులు 10 ఎకరాల లోపు వారికి ఇవ్వాలని, గుట్టలు, వెంచర్లు, సాగు చేయని భూమికి ఇవ్వొద్దని డిసిఓ కి రైతులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎ. మల్లారెడ్డి, ఏకిన్ పూర్ పాక్స్ చైర్మన్ సింగిరెడ్డి నర్సరెడ్డి, డైరెక్టర్లు పి. నర్సరెడ్డి, కె.మోహన్ రెడ్డి, కె. గంగారెడ్డి, ఎస్. శ్రీనివాస్, ఎం. రాజాం,వి. సాగర్, బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నా

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



ప్రజా గొంతుక పెద్దపల్లి :

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు,సిబ్బందికి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ మాటేటి సంజీవ్ కుమార్,వలస నీలయ్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారని తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని అలాగే వైద్యరంగంలో భారతదేశం సాధిస్తున్న గొప్ప ప్రగతిని రోగుల కోసం నిరంతరం కృషి చేస్తున్న వైద్యుల పట్ల నమ్మకాన్ని వారి సేవల యొక్క అత్యుత్తమ స్వరూపాన్ని గౌరవించాలనే సదుద్దేశంతో క్లబ్ సభ్యులందరి తరపున వైద్యులందరికీ "డాక్టర్స్ డే" శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ వైద్యుల యొక్క సేవలను గుర్తిస్తూ లయన్స్ క్లబ్ వారు సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, కార్యదర్శి పిట్టల వెంకటేష్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు పల్ల అనిల్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్, పల్ల శరత్ కుమార్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీధర్, రామ్మోహన్, తనూజ, వెంకటేష్, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో లైన్లో పునరుద్ధరణ



ప్రజా గొంతుక/ ఇనుగుర్తి /జులై/ 1

%ట+చీూణజూ% డివిజనల్ ఇంజనీర్ విజయ్ (మహబూబాబాద్) గారి ఆదేశానుసారం ఇనుగుర్తి మండలంలో విద్యుత్ సిబ్బంది మండలంలోని గ్రామాలలో వరిగిపోయిన పొల్లు, లూజు లైన్లు, స్టే లేని కాడ స్టే వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇనుగుర్తి %ూజు% శేశిదర్ గారు మరియు %ూ×% రత్నం రాజు ,

%ూవీ% యశ్వంత్,శ్రీనివాస్

%జీూవీ% అంబేద్కర్,వేణు,పరమేష్,నవీన్

కటర్స్ :-శంకర్,జామ్లా పాల్గొనడం జరిగింది

## నూతన మొబైల్ షాప్ ను ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా // నాగార్జునసాగర్ నియోజక వర్గం //నందికొండ మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్ కాలనీలో నూతన మొబైల్ షాప్ ను స్థానిక కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారంలో బాగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అదాసు విక్రమ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,జంగయ్య, ముజీబ్, బిచ్యాలు,శౌరి నాయక్, పాండు, దేవుజా,నాగ, దస్రు, సైదా,తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల సమావేశం

## ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవాని నగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం (బొనమ్మ గుడి) వద్ద భూ నిర్వాసితుల సమావేశం నిర్వ రాత్రిహించడం జరిగింది. అనంతరం గ్రామ కంఠం లోని రోడ్డు విస్తరణ జరిగితే ఎంత నష్టం జరుగుతుంది అనేది అఖిలపక్షం ఆధ్వర్యంలో చూడడం జరిగింది అని తెలిపారు. అనంతరం రాజస్వా మండలదికారి కి, తహసీల్దార్ కి, చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి, మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ని కలిసి వారికి సమస్య ను వివరించారు. చిన్న కొండూరు రోడ్డు కమాన్ నుండి ఉన్నటువంటి రోడ్డును యధావిధిగా ఏర్పాటు చేయడం వలన ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని అన్నారు. 66 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేస్తే అందరి ఇండ్లు పోవడంతో రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ ఉన్న గ్రామస్తులంతా 100 సంవత్సరాలకు పైన ఉంటున్నారాన్నారు. వీరికి ఇప్పుడు ఉంటున్న ఇల్లు తప్ప ఎలాంటి ఆధారం లేదని అన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోతే మరల కొనుక్కుని ఆర్థిక స్తోమత గాని ఎవరికి లేదని అన్నారు. అందుకు అనుగుణంగా బైపాస్ రోడ్డు ను ఏర్పాటు చేయడం వలన తమ ఇండ్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని వారు అన్నారు. అదేవిధంగా తాహశిల్దార్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయడం లేదా బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి జెల్లా కాంప్లెక్స్ దగ్గర నుండి కట్ట మీదుగా ఏర్పాటు చేస్తే ఎవరికి ఎలాంటి ఆస్తి నష్టం జరగకుండా ఉంటుందని వారందరు అభిప్రాయం అని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బీజేపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్ లు దండ హిమబిందు అరుణ్ కుమార్, తాడురి శిరీష పరమేశ్, బోడిగె అరుణ బాలకృష్ణ గౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు మల్లేశం గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్ పాత ఊరు గ్రామస్తులు వరగంటి రాజేందర్ గౌడ్, బొబ్బిల్ల శ్రీరాములు, వరగంటి మహేందర్ గౌడ్, మామిడి రాములు గౌడ్, చింతకింది అంజయ్య గౌడ్, రాజాపేట అశోక్ గౌడ్,రాజు గౌడ్, శంకర్ గౌడ్, దాకోజీ లక్ష్మి నారాయణ, పాండల మల్లేశం గౌడ్, యాట ప్రవీణ్, మామిడి శివ గౌడ్, పాండాల కిరణ్ గౌడ్, దాకోజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ బేధాని కాన్వెంట్ విద్యాలయ హైస్కూల్లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ జూలై 1, నాగారం.




కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి సెయింట్ మేరీస్ బేధాని కాన్వెంట్ విద్యాలయ హైస్కూల్లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమానికి డాక్టర్ బోడ శ్రీనివాస్ జనరల్ ఫిజీషియన్ గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి అతనికి ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిజిత అలాగే వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుఫల సాల్వాతో సత్కరించి బొకేతో సన్మానించడం జరిగింది. అనంతరం డాక్టర్ బోడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోషక ఆహారం లోపం ఉండకూడదని, అది చదువుకి ఆటంకాన్ని కల్పిస్తుందని చెప్పారు, అలాగే పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పిల్లలు ఎక్కువ శాతం ఆకుకూరలు, పండ్లు మొదలగు పోషక పదార్థాలును తప్పకుండా తీసుకోవాలని తెలియజేశారు. తదుపరి విద్యార్థులు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొన్ని ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీస్ బేధాని కాన్వెంట్ విద్యాలయ హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిజిత, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుఫల అలాగే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న భూమికే రైతు భరోసా పథకం ఇవ్వాలి..





రైతు భరోసా పథకం 10 ఎకరాల వరకు వర్తింప చేయాలి
రైతుల నుండి అభిప్రాయాన్ని సేకరించిన అధికారులు



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

పిఎసిఎస్ మండల సీఈవో బాలస్వామి,పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ఆధ్వర్యంలోబచ్చన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలి ఎవరెవరికి ఇవ్వాలి అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి ( డి సి ఓ) రాజేందర్ పాల్గొని,రైతుల యొక్క అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రైతు ఎంత సాగు భూమి చేస్తే అంతా భూమికి రైతు భరోసా ఇవ్వాలని, గుట్టలకు, పడావున్న భూములకు, వెంచర్లకు రైతు భరోసా ఇవ్వకూడదని , అదేవిధంగా సన్న వడ్ల కు మరియు దొడ్డు వడ్లకు బోనస్ ఒకే విధంగా ఇవ్వాలని,10 ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు ,రైతు భరోసా రావడం లేదని దీనికి బదులుగా ఉచితంగా ఎరువులు ఇస్తే బాగుంటుందని,కౌలు రైతులకు లోన్లు ఇవ్వాలని కోరారు.

" ఎంపీపీ కృష్ణంరాజు నాగజ్యోతి మాట్లాడుతూ"

5 ఎకరాల లోపు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని అలాగే కౌలు రైతులకు కూడా ఇవ్వాలని, ప్రభుత్వం అన్ని రకాల వడ్లకి బోనస్ ఇవ్వాలని అన్నారు.

జిల్లా సహకార అధికారి ( డి సి ఓ) రాజేందర్ మాట్లాడుతూ

మీ అభిప్రాయాలు అన్నింటిని సేకరించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక కమిటీ ఉంటుంది ఆ కమిటీ నిర్ణయం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది మేము మీ యొక్క అభిప్రాయాలను మాత్రమే పంపుతాము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి అనిల్ కుమార్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్లు , రైతులు మొత్తం 50 మంది వరకు పాల్గొన్నారు.



# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు



టిపిసిసి సభ్యులు నాగా. సీతారాములు గారి మామ గారు అయిన కీ. శే గంగుల లిపుల్లయ్య గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళు లు అర్పించిన పలువురు ప్రముఖులులి ..

ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు గ్రామంలో కీ.శే గంగుల.పుల్లయ్య గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన నాగా .సీతారాములు గారు , వీరితోపాటు సీతారాములు గారి అనుచరులైన కొత్తగూడెం నియోజకవర్గం ఎంపీటీసీ సభ్యులు, మాజీ మార్కెట్ చైర్మన్ గారు , ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం గారు, చంద్రుగొండ , సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, కొత్తగూడెం, పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు, కే. టి పి. యస్ యూనియన్ నాయకులు, పలు మండలాల యాదవ సంఘం నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ ఓ.బి.సి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మరియు అనేకమంది నాగా.సీతారాములు గారి అనుచర గణం వందలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొని గంగుల .పుల్లయ్య గారికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేయడం జరిగింది..

## అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతూ వ్యాపారం చేస్తున్న స్కూల్ ను సీజ్ చేయాలి,

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న ప్రైవేటు స్కూల్ ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కూల్ స్టేషనరీ ముందు ధర్నా నిర్వహించారు, ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీస్ లు అరెస్ట్ చేసారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్ మాట్లాడుతూ అక్రమంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, అమ్ముతున్న ప్రైవేటు స్కూల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేసారు, ప్రైవేట్ విద్యాసంస్థ లలో పాఠ్య పుస్తకాలు స్టేషనరీ అమ్ముతున్నా కానీ స్పందించని ఎంఈఓను సస్పెండ్ చేయాలని అన్నారు.